RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 333 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 25-03-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**
**ఆటవెలది**

కడలివంటివాడు కలిమి కల్గినవాడు
పరులయవసరముల పనికిరాడు
బావివంటి వాడు పరమబీద నిజము
అవసరములు దీర్చు నడగగానె

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# లోక్‌సభ సీట్ల పెంపు..

2011 జనాభా లెక్కలే ప్రాతిపదిక

## 543 నుండి 816కు పెరగనున్న లోక్‌సభ సీట్లు:






### దేశవ్యాప్తంగా పెరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు

- తెలంగాణలో 26 ఎంపీ, 179 అసెంబ్లీ స్థానాలు
- ఏపీలో 38కి పెరగనున్న ఎంపీ సీట్లు:
- యూపీలో అత్యధికంగా 120 ఎంపీ స్థానాలు: ప్రధాన రాష్ట్రాల వారీగా కొత్త లెక్కలు
- 2029 నుండి మహిళా రిజర్వేషన్లు అమలు: మహిళలకు 33 శాతం కోటా ఖరారు
- పెరగనున్న ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు: ఎస్సీలకు 126, ఎస్టీలకు 70 సీట్లు
- పార్లమెంట్‌లో త్వరలో రాజ్యాంగ సవరణ బిల్లు
- కసరత్తు పూర్తి చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,

త్వరలో అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను, అలాగే పార్లమెంట్ స్థానాలను కేంద్రం పెంచబోతున్న సంగతి తెలిసిందే. అటు అసెంబ్లీలలో, ఇటు పార్లమెంట్‌లో 50 శాతం సీట్లను కేంద్రం పెంచబోతుంది. అలాగే, 2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ కోటాను కూడా అమలు చేయనున్నారు. ఇక ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 816 సీట్లుగా మారుతాయి. తెలంగాణ అసెంబ్లీకి సంబంధించి 119 స్థానాలుండగా, ఈ సంఖ్య 2029లో 179కి చేరుతుందిఅలాగే -మిగతా 2 లో



## ఇరాన్‌తో యుద్ధం వేళ మోదీకి ట్రంప్ ఫోన్..

- హోర్ముజ్ జలసంధిని తెరవడం చాలా అవసరమని ఇరువురు నేతలు అభిప్రాయం
- ఉద్రిక్తతలు తగ్గించేందుకు, శాంతి స్థాపనకు ఇండియా ఎప్పుడూ మద్దతుగా ఉంటుందన్న మోదీ
- హోర్ముజ్ జలసంధి సహా కీలక అంశాలపై చర్చ

న్యూఢిల్లీ

ఇరాన్‌తో యుద్ధం జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారు. ఇరాన్ యుద్ధం సహా పశ్చిమాసియా పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి వంటి అంశాలపై చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మంగళవారం ఇటు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొనగా, అటు అమెరికా తరఫున ఇండియాలో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు.ప్రస్తుత పరిస్థితుల్లో హోర్ముజ్ జలసంధిని తెరవడం చాలా అవసరమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. -మిగతా 2 లో

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బీఆర్ఎస్

### ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు



- విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
- మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా
- బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
- బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
- గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
- బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు

హైదరాబాద్

బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. -మిగతా 2 లో




## క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు

- మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు
- క్రిష్టియానిటీలో కుల వ్యవస్థ లేదు
- హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు
- ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ

మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. -మిగతా 2 లో



## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బాంబు బెదిరింపు మెయిల్

- మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక
- ఢిల్లీ మెట్రో, అసెంబ్లీలకు బాంబు బెదిరింపులు


న్యూఢిల్లీ,

దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, -మిగతా 2 లో

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత పాపారావు..

ఒడిశాలో మరో నేత సరెండర్..!

2



## వాయు కాలుష్య దేశంగా పాక్

- ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య నగరం మన దేశంలోనే..



2

## దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్



- వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది
- దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,

దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, -మిగతా 2 లో

## జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం



- పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

జగిత్యాల

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. -మిగతా 2 లో

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

మొదటి తరువాయి

వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం



మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య ప్రక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, 'ఆడలేక మద్దెలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన ప్రసంగాన్ని ముగించారు.

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

మొదటి తరువాయి

చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద



కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్సన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం. తప్పకుండా దాన్ని కూడా విజయవంతం చేయాల్సిందిగా దివ్యాంగ సోదరులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

మొదటి తరువాయి


రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అంనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ప్లేక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు.

# వాయు కాలుష్య దేశంగా పాక్

ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య నగరం మన దేశంలోనే..

**న్యూఢిల్లీ,**

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాలు, దేశాలకు సంబంధించిన జాబితా ఒకటి తాజాగా విడుదలైంది. గత ఏడాది అంచనాల ప్రకారం ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య దేశంగా పాకిస్తాన్ నిలిచింది. ఇక ప్రపంచంలోనే అత్యంత వాయు కాలుష్య నగరంగా ఇండియాలోని చిన్న పట్టణమైన లోని నిలిచింది. ఇది ఉత్తర ప్రదేశ్, ఘజియాబాద్‌కు దగ్గర్లో ఉంటుంది. ఐక్యూఎయిర్ అనే స్విట్జర్లాండ్‌కు చెందిన సంస్థ 2025లో అత్యంత వాయు కాలుష్య దేశాలు, నగరాలకు సంబంధించి నివేదిక రూపొందించింది. ఈ జాబితాను మంగళవారం విడుదల



చేసింది. దీని ప్రకారం మొత్తం 143 దేశాల్లో వాయు కాలుష్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. ఇందులో 130 దేశాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన వాయు కాలుష్య ప్రమాణాల్లో విఫలమయ్యాయి. లోని నగరంలో పీఎం 2.5కి వాయు కాలుష్యం 112.5 మైక్రో గ్రామ్స్‌గా ఉంది. పీఎం 2.5 అంటే 2.5 మైక్రోమీటర్లకంటే తక్కువగా ఉన్న కాలుష్య రేణువులు అని అర్థం. ఇంత తక్కువగా ఉంటే అవి ముక్కు, శ్వాస ద్వారా లంగ్స్‌లోకి, రక్తంలోకి చొచ్చుకుపోగలవు. దీంతో ఆస్తమా, గుండె జబ్బులు వంటి అనారోగ్యాలు దరిచేరే అవకాశం ఉంది. లోని నగరం నేషనల్ క్యాపిటల్ రీజన్ (ఎన్‌సీఆర్) పరిధిలో ఉంది. చుట్టుపక్కల పరిశ్రమలు ఉండటం, వాహన కాలుష్యం కారణంగా ఇక్కడ పొల్యూషన్ పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యం కలిగిన దేశంగా పాకిస్తాన్ నిలిచింది. ఇక్కడ సాధారణ వాయు ప్రమాణాలకంటే 13 రెట్లు ఎక్కువ కాలుష్యం ఉంది. కాలుష్యం ఎక్కువగా ఉన్న రెండో దేశంగా పాకిస్తాన్, మూడో దేశంగా తజికిస్తాన్ ఉన్నాయి. మొత్తం 75 దేశాల్లో కాలుష్య స్థాయిలు తగ్గగా, 54 దేశాల్లో పెరిగాయి. 2024లో ప్రపంచంలోని నగరాల్లో 17 శాతం మాత్రమే వాయు ప్రమాణాలను అందుకోగా, 2025లో ఈ సంఖ్య 14 శాతానికి తగ్గింది.

# లోక్‌సభ సీట్ల పెంపు..

మొదటి తరువాయి

తెలంగాణలో ప్రస్తుతం 17 ఎంపీ స్థానాలుండగా, వీటి సంఖ్య 26కు చేరనుంది. ఎంపీ సీట్లకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఎన్ని స్థానాలు దక్కుతాయో చూద్దాం. యూపీలో ప్రస్తుతం ఉన్న 80 ఎంపీ సీట్లు 120కి, మహారాష్ట్రలో 48 నుంచి 72కు, పశ్చిమ బెంగాల్‌లో 42 నుంచి 63కు, బిహార్‌లో 40 నుంచి 60కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 44కు, రాజస్థాన్‌లో 25 నుంచి 38కి, గుజరాత్‌లో 26 నుంచి 39కి, ఒడిశాలో 21 నుంచి 32కి, ఝార్ఖండ్‌లో 14 నుంచి 21కి, అసోంలో 14 నుంచి 21కి, పంజాబ్‌లో 14 నుంచి 21కి, ఛత్తీస్‌గడ్‌లో 11 నుంచి 17కు, హరియాణాలో 10 నుంచి 15కు, ఢిల్లీలో 7 నుంచి 11కు, జమ్మూ-కాశ్మీర్‌లో 5 నుంచి 8కి, ఉత్తరాఖండ్‌లో 5 నుంచి 8కి సీట్లు, హిమాచల్ ప్రదేశ్‌లో 4 నుంచి 6కు, గోవాలో 2 నుంచి 3 సీట్లకు పెరగనుండగా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, మిజోరం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు అన్నింట్లో రెండేసి సీట్లుండగా, ఇప్పుడు 3 సీట్లు అవుతాయి. అంటే కేంద్ర పాలిత ప్రాంతాలు, చిన్న రాష్ట్రాల్లో ఇప్పటిదాకా 20 ఎంపీ సీట్లుండగా, ఇకపై 30 సీట్లు అవుతాయి. ఇక దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 సీట్లుండగా 59కి, కర్ణాటకలో 28 సీట్లుండగా 42కు, ఏపీలో 25 సీట్ల నుంచి 38కి, కేరళలో 20 నుంచి 30కి పెరుగుతాయి. అలాగే నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు కూడా వర్తిస్తాయి. ఇప్పటివరకు లోక్‌సభలో 84 ఎస్సీ రిజర్వుడ్ సీట్లుండగా వీటి సంఖ్య 126కు పెరగనుంది. అలాగే, 47 ఎస్టీ సీట్లుండగా, 70 సీట్లకు పెరగనుంది. 2011 నాటి జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుని సీట్ల సంఖ్యను కేంద్రం పెంచబోతుంది. దీనికి సంబంధించిన సవరణ బిల్లును కేంద్ర త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశబెట్టబోతుంది.

## ఇరాన్‌తో యుద్ధం వేళ మోదీకి ట్రంప్ ఫోన్..

మొదటి తరువాయి

ట్రంప్‌తో చర్చలపై మోదీ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ట్రంప్ నుంచి కాల్ అందుకున్నట్లు, పశ్చిమాసియా ఉద్రిక్తతలపై చర్చించినట్లు తెలిపారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు, శాంతి స్థాపనకు ఇండియా ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని మోదీ అభిప్రాయపడ్డారు. అలాగే, హోర్ముజ్ జలసంధిని తెరిచి, ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉంచడం అవసరమని పేర్కొన్నారు. ఈ అంశంలో స్థిరత్వం, శాంతికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ట్రంప్‌నకు మోదీ తెలిపారు. హోర్ముజ్ జలసంధిలో అడ్డగింత అంగీకరించదగింది కాదని మోదీ అంతకుముందు పార్లమెంట్‌లో అన్నారు. వాణిజ్య నౌకలపై దాడి చేయడం సరికాదన్నారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా భారత నౌకల్ని సురక్షితంగా తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇరాన్‌పై ఐదు రోజులపాటు దాడులు ఆపేస్తామని ట్రంప్ పేర్కొన్న మరుసటి రోజే ప్రధాని మోదీకి ఫోన్ చేయడం విశేషం.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బాంబు బెదిరింపు మెయిల్

మొదటి తరువాయి

డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

## క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు


మొదటి తరువాయి

హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగళవారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత పాపారావు..

ఒడిశాలో మరో నేత సరెండర్..!

**న్యూఢిల్లీ,**



: మావోయిస్టు అగ్రనేత పాపారావ అలియాస్ సున్నం చంద్రయ్య లొంగిపోయారు. తన అనుచరులతో కలిసి ఆయన బీజాపూర్ ఎస్పీ ఎదుట సరెండర్ అయ్యారు. ఆయనతో పాటు లొంగిపోయిన 17మందిలో.. 10 మంది పురుషులు, 8 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరినుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మరో కీలక నేత సుక్రు సైతం ఒడిశాలో లొంగిపోయారు.ఆపరేషన్ కగార్ ఉధృతమవ్వడం, లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వాలు పునరావాసం కల్పిస్తున్న నేపథ్యంలో కీలక నేతలు జనం వీడుతున్నారు. ఇప్పటికే పలువరు కీలక నేతలు జనజీవన స్రవంతిలో కలవగా బస్తర్‌కు చెందిన పాపారావు కూడా లొంగిపోయారు. ఆయనపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. పావార 50కి పైగా ఏసులు 76 మంది భద్రతా సిబ్బంది హత్యలో పాపారావు హస్తముంది.సుక్మా జిల్లా కలెక్టర్ కిడ్నాప్ కేసులోనూ ఆయన పాత్ర ఉంది. ఒడిశాలో లొంగిపోయిన సుక్రుపై రూ.55 లక్షల రివార్డు ఉంది.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు పూర్తిగా సన్నద్ధం కావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని ఆమె ఆదేశించారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది 2,73,550 ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 6,46,320 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేస్తున్నామని తెలిపారు. అందులో 3,67,776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తార్పాలిన్, తేమ యంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని




ఆదేశించారు.రైతులు పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోయాలని, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు, రవాణా ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని చెప్పారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు మండలాల్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష పర్యటన



**పెద్దపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అదనపు కలెక్టర్ వేణుతో కలిసి ప్రభుత్వ ఆయుర్వేద, హోమియో, యునాని వైద్య కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలు, అందుబాటులో ఉన్న మందుల స్టాక్ ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉంచాలి. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి అని సూచించారు. ఆయుష్ ఆసుపత్రి రికార్డులను పరిశీలించి, వైద్య సిబ్బంది పనితీరుపై దృష్టి సారించారు.ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ శ్రీధర్, డాక్టర్ మారుతి, డి.సి.ఎస్.ఓ. శ్రీనాథ్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ నాగిళ్ల మల్లయ్య



**పెద్దపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ వద్ద సివిల్ హాస్పిటల్ కార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో హాస్పిటల్‌కు వచ్చే ప్రజలకు, పట్టణానికి వచ్చే వారికి చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అవసరం. కారు అసోసియేషన్ ఈ సేవా కార్యక్రమం చేపట్టడం సంతోషకరం. నేను కూడా మోటర్ ఫీల్డ్ నుండి వచ్చిన వాడినే అని అన్నారు.తదనంతరం మున్సిపల్ చైర్మన్, 28వ వార్డ్ కౌన్సిలర్ నాదీమ్, 9వ వార్డ్ కౌన్సిలర్ తూముల లత శుభాష్‌లను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గోపాల్ రావు, గోపి, భరత్, శ్రీనివాస్, రమేష్, రాజకుమార్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నల్ల బిల్లులపై బీఎస్పీ పార్టీ ఆందోళన




**హుస్నాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: హుస్నాబాద్ పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను రేపు జరగబోయే మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో చర్చించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.పట్టణంలో రోజురోజుకు కోతుల సమస్య తీవ్రంగా మారుతోంది. ప్రజలు గాయాలపాలై ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అఖిలపక్ష నాయకులు ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు ఉచితంగా ఇచ్చి బిల్లులు వసూలు చేయలేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2015 నుండి ఇప్పటివరకు ఒక్కో ఇంటిపై రూ.9,000 బకాయిలు నమోదు చేసింది. మున్సిపాలిటీ సర్టిఫికెట్లు పొందేందుకు వెళ్లినప్పుడు ఈ బకాయిలను వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, నూతన పాలకవర్గం మిషన్ భగీరథ నల్ల బిల్లులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలి. లేకపోతే ప్రజలు రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తారు అని హెచ్చరించారు.హుస్నాబాద్ పట్టణ అంగడి సమస్యను రాజకీయం చేయకుండా నిబంధనల ప్రకారం రెండవ వేలంపాటదారునికి కేటాయించాలని, మళ్లీ టెండర్ నిర్వహిస్తే నష్టం జరిగితే బాధ్యత ఎవరిదని బీఎస్పీ ప్రశ్నించింది.

# శాతవాహన యూనివర్సిటీలో నిధుల దుర్వినియోగంపై జేఏసీ ఆందోళన



**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కరీంనగర్ నడిబొడ్డున ఉన్న శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని జేఏసీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో లా కాలేజ్ స్థాపన పేరుతో రెండు నెలల క్రితం పనులు ప్రారంభించినప్పటికీ, సరైన బ్లూప్రింట్ లేకుండా, ముందస్తు ప్రణాళికలు లేకుండా తవ్వకాలు చేపట్టారని వారు ఆరోపించారు. ఈ తవ్వకాల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, గుంతల కింద భగీరథ పైపులైన్ ఉండటం గుర్తించడంతో రాత్రికి రాత్రే గుంతలను పూడ్చివేయడం జరిగిందని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, భారీ జీతాలు తీసుకుంటున్న అధికారులు ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని జేఏసీ నాయకులు విమర్శించారు.ఈ ఘటనపై ఖర్చైన ప్రతి రూపాయి లెక్కను విద్యార్థులకు వెల్లడించాలని, యూనివర్సిటీ యాజమాన్యం తక్షణమే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కూడా వారు కోరారు.

# బీఆర్ఎస్వీ పార్టీ యువ నాయకుల ముందస్తు అరెస్టు

**గన్నేరువరం, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




బీఆర్ఎస్వీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, మంగళవారం గన్నేరువరం పోలీసులు యువ నాయకులు బోయిని కుమార్, పాలెపు అజయ్, సమ్మేట అనిల్‌లను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ, అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో అర్ధరాత్రి అక్రమ అరెస్టులు జరగడం తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి గారు స్వేచ్ఛగా నిరసనలు తెలుపవచ్చని చెప్పిన మాటలు మాటల వరకే పరిమితం అయ్యాయి. ఇలాంటి అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేరు అని విమర్శించారు.విద్యార్థి విభాగం తరపున వారు హెచ్చరిస్తూ, "అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వం ఎన్నో రోజులు నడవదు. విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి, 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలి. లేకపోతే ప్రజా వ్యతిరేకత మరింత పెరుగుతుంది" అని హితవు పలికారు.

# సీఎంను కలిసి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



**మానకొండూర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: సిద్ధిపేట జిల్లా నర్మెట్ట సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేయడంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. రైతు భరోసా కింద తొలి విడతగా ఎకరం వరకు వ్యవసాయ భూములు కలిగిన 70 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.3,600 కోట్లు జమ కానుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉగాది పర్వదినాన ఈ తీపి కబురు అందించడం ద్వారా ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని ప్రజలు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్ తదితరులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు




**పెద్దపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్ద అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చాలని పట్టణవాసి శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్‌కు ఫిర్యాదు చేశారు.కోర్టు సమీపంలో నిర్మిస్తున్న అపార్ట్మెంట్ యాజమాన్యం ఐదు అంతస్తులకు మాత్రమే అనుమతి పొందినప్పటికీ, అదనంగా మరో మూడు అంతస్తులు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నిర్మాణంలో ఇతర శాఖల అధికారులను మోసగించడం, ఫ్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు మోసపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతుల్లో ఆదాయం ఆర్జించడమే లక్ష్యంగా బిల్డర్స్ వ్యవహరిస్తున్నారని, లక్కీ డ్రా పేరుతో అమ్మకాలు నిర్వహించడం ద్వారా కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. అనుమతి లేకుండా నిర్మించిన మూడు ఫ్లాట్లను కూల్చి అమాయక ప్రజలు మోసపోకుండా కాపాడాలని, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

# ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి లేకపోతే సమ్మె తప్పదు

**పెద్దపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 23,667 మంది ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు హెచ్చరించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికులను వెంటనే కన్వర్షన్ ఇవ్వడంతో పాటు 2016కు ముందు అర్హతలు ఉన్న వారందరినీ గుర్తించాలని, అన్‌మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రీడర్లు, ఎస్పీఎం, పీఏ, గార్డెనర్, సెక్యూరిటీ, ఏపీటీఎస్ విజిలెన్స్ తదితర విభాగాల్లో కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, 30 రోజుల పని విధానాన్ని వర్తింపజేయాలని




డిమాండ్ చేశారు. నాగరాజు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 26, 30 తేదీల్లో డివిజన్ కార్యాలయాల వద్ద ధర్నాలు, ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటావార్పు, ఏప్రిల్ 7న ఛలో వరంగల్ పేరిట మహా ధర్నా నిర్వహిస్తాం. స్పందన లేకపోతే ఏప్రిల్ 8న ఉదయం 9 గంటల నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తాం" అని స్పష్టం చేశారు. అలాగే పాలకుర్తి మండలం బసంత్‌నగర్ పరిధిలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుడు గడ్డం జయదేవ్‌ను వేధిస్తున్న ఏఈ మాభాల ప్రసాద్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జయదేవ్ ఒక్కడే కాదు, అతని వెంట రాష్ట్రంలో 23 వేల మంది ఆర్టిజన్లు ఉన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఏఈ కార్యాలయం ముందు ధర్నా చేస్తాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీజీ ఎన్‌పీడీసీఎల్ కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.డి. ఖలీమోద్దీన్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎం. క్రిష్ణారెడ్డి, జిల్లా కో-కన్వీనర్ ఎం. ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం



**పెద్దపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : ప్రపంచవ్యాప్తంగా క్షయవ్యాధి నిర్మూలనకు, దాని వల్ల కలిగే అనారోగ్య, సామాజిక, ఆర్థిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఐటీఐ గ్రౌండ్‌లో వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జిల్లా కోఆర్డినేటర్ ఏ. వెంకటరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు కొట్టే లక్ష్మయ్య నేతృత్వంలో క్షయవ్యాధి కారణాలు, లక్షణాలు, నివారణ మార్గాలు ప్రజలకు వివరించారు. అదనంగా మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు ప్రజలకు నడక వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేముల రాజమౌళి, అసోసియేషన్ కార్యదర్శి చ. రాజమల్లు, క్యాషియర్ దీటి సతీష్, చ. కొమురయ్య, ధరణి సతీష్, కొమ్ము సుధాకర్, ఎం. సత్యనారాయణ, రామ్ కిషన్‌రావు, వి. దశరథం, వి. నరేందర్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

**మంచిర్యాల, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రచార వాహనాన్ని రెడ్‌కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. రాజన్నతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్‌టాప్‌పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చు. 1 కిలోవాట్‌కు రూ.30 వేల రాయితీ, 2 కిలోవాట్లకు రూ.60 వేల రాయితీ, 3 కిలోవాట్లకు పైగా రూ.78 వేల రాయితీ




అందుబాటులో ఉంటుంది. రాయితీ మొత్తాన్ని నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు అని తెలిపారు. సోలార్ వినియోగం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు కాలుష్యం తగ్గుతుందని, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేస్తే నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు, సొంత రూఫ్‌టాప్ కలిగి ఉండి, గతంలో సోలార్ రాయితీ పొందని వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. జాతీయ పోర్టల్ ద్వారా అధికృత వెండర్ల ఎంపిక, దరఖాస్తు ట్రాకింగ్ చేసుకోవచ్చని, 3 కిలోవాట్ల వరకు షూరిటీ అవసరం లేని వడ్డీ రుణ సదుపాయం కల్పించబడుతుందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ డి.ఈ. మంచిర్యాల డి. మల్లేశం, ఎ.డి.ఈ. కమర్షియల్ జి. మోహన్ రెడ్డి, ఎ.డి.ఈ. మంచిర్యాల రూరల్ రాజశేఖర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంకుస్ గండి, తాళ్లచెరువు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్



**హుస్నాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామం నుండి మాలపల్లి గ్రామానికి వెళ్లే తాళ్లచెరువు వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని, అలాగే కూచనపల్లి నుండి హుస్నాబాద్‌కు వెళ్లే మార్గంలోని అంకుస్ గండి వాగుపై కూడా బ్రిడ్జ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ, వాగులపై బ్రిడ్జ్‌లు లేకపోవడంతో రైతులు తమ వ్యవసాయ భూములకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షం పడినా వాగుల్లో నీటి ప్రవాహం పెరిగి ప్రజలు దాటలేని పరిస్థితి ఏర్పడుతోంది. కనీసం చిన్న వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి వెంటనే బ్రిడ్జ్ నిర్మాణ పనులను ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అయిలేని గాల్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్, యాస శ్రీనివాస్, రైతులు గీకురు తిరుపతి, నరసయ్య, బంక రాజు, బండి చంద్రం, గూళ్ళ సారయ్య, సతీష్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల హక్కుల కోసం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పోరాటం

**న్యూఢిల్లీ, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** లోక్‌సభలో సింగరేణి కార్మికుల సంక్షేమం, పెద్దపల్లి ప్రాంత అభివృద్ధి అంశాలపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ గారు గళమెత్తారు. ఎంపీ మాట్లాడుతూ, సంవత్సరాల పాటు గనుల్లో కష్టపడి పనిచేసిన సింగరేణి కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. రిటైర్ అయిన కార్మికులకు నెలకు కనీసం 10,000 పెన్షన్ ఇవ్వడం వారి హక్కు. పలుమార్లు ప్రాతినిధ్యాలు ఇచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని గట్టిగా డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని ఆయన హెచ్చరించారు. పెద్దపల్లి ప్రాంత అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాల కోసం సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని ఎంపీ వంశీ కృష్ణ



డిమాండ్ చేశారు. వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్ పెద్దపల్లిలో వస్తే వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. చివరి నిమిషంలో ప్రాజెక్ట్‌ను ఇతర ప్రాంతానికి మళ్లించడం అన్యాయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రాంతంలో పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ వంశీ కృష్ణ కోరారు. ధర్మపురిలోని కోటిలింగాల దేవాలయం, రామగిరి కోట, బౌద్ధ స్థలాలు వంటి ప్రదేశాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వీటికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే పెద్ద ఎత్తున పర్యాటకులు ఆకర్షితులవుతారని ఆయన వివరించారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, ప్రాంత ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. అయినప్పటికీ ఈ రంగానికి సరైన నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం అని ఎంపీ విమర్శించారు.

# అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

**-బిఆర్ఎస్వీ చింతపల్లి మండలం అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ.**




**దేవరకొండ మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్).** అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ అన్నారు. మంగళవారం అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బిఆర్ ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని ఆయన వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిస్కరించడకుండా అణిచివేయడం దారుణం అని ఆయన అన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత - కౌన్సిలర్ పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బీరప్ప మల్లన్న స్వామి మల్లన్న పండుగ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.



స్వామి వారి ఆశీస్సులతో పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ తెల్లమల్ల జంగమ్మ వెంకటయ్య, కట్ట పర్వతాలు, శ్రీను నాయక్ మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అతివేగంపై ట్రాఫిక్ పోలీసుల చర్యలు




**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నగరంలోని 36వ డివిజన్ మారుతి నగర్ జెండా చౌరస్తా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం. ఇసుక ట్రాక్టర్ వాహనాలు అతివేగంగా నడుపుతూ రాకపోకల వారిని, స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని బీజేపీ నాయకుడు కొంపెల్లి సాగర్ ట్రాఫిక్ పోలీసులకు తెలియజేశారు. వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకుని బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో వాహనాల రాకపోకలు కొంతవరకు నియంత్రణలోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట అనిల్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్ణ బాత్‌రూమ్ నిర్మాణంపై ఫిర్యాదు




**ఇల్లంతకుంట, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇల్లంతకుంట మండలం వంతడుపుల్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్ణంగా ఉన్న బాత్‌రూమ్ నిర్మాణంపై గ్రామానికి చెందిన చిమ్మనకొట్టు శ్రీనివాస్ చేసిన ఫిర్యాదుకు జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన విద్యాశాఖ అధికారులు ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని వెంటనే పరిశీలనకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత అధికారులను స్థల పరిశీలనకు పంపి, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా బాత్‌రూమ్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ విషయంపై స్పందించిన చిమ్మనకొట్టు శ్రీనివాస్ జిల్లా విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జెడ్‌పీ పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**కామారెడ్డి , మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పిట్లం మండలంలోని చిల్లర్గి జిల్లా పరిషత్ పాఠశాలలో మైనర్లపై జరిగే నేరాలు, ప్రేమలు, మోసాలు, సైబర్ నేరాలు, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు పిట్లం సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటరావు పర్యవేక్షణలో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థులకు సైబర్ నేరాల టోల్‌ఫ్రీ నంబర్ 1930, అత్యవసర సమయంలో డయల్ 100 ఉపయోగించాలని సూచించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల్లో జాగ్రత్తగా ఉండాలని, మానవ అక్రమ రవాణా ప్రమాదాల గురించి వివరించారు. మంచి లక్ష్యంతో చదువుకోవాలి. చిన్న పొరపాటు చేసినా జీవితాలు నాశనం అవుతాయి. తల్లిదండ్రులు చెప్పిన మాట వినాలి అని పోలీసులు విద్యార్థులకు హితవు పలికారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పిసి సాయిలు మాటలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిట్లం హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, బాన్స్వాడ షి టీమ్ సభ్యులు పిసి అనిల్, డబ్ల్యూ పిసి పార్వతి, పిసి రాజేంద్ర కుమార్, హెడ్‌మాస్టర్ హరిసింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష



**హుజురాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 27న జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తాగునీటి వసతి, క్యూ లైన్లు, మొబైల్ టాయిలెట్లు, ట్రాఫిక్ క్లియరెన్స్, టెంట్ల ఏర్పాటు, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచి, రహదారులను చదును చేసి, అవసరమైన చోట విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు ఉక్కపోతకు గురి కాకుండా ఫ్యాన్లు, కూలర్లు, తాగునీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, నాలుగు నుండి ఐదు అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా డీఎస్పీ మాధవికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. జమ్మికుంట చౌరస్తాలో గుంతలు పూడ్చి రహదారులను చదును చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ, వాకడే లక్ష్మి కిరణ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీఎస్పీ మాధవి, కమిషనర్ ఆయాజ్, ఆర్ అండ్ బి ఈఈ నరసింహచారి, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వరరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై అదనపు కలెక్టర్ ప్రత్యేక దృష్టి



**మంచిర్యాల , మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. చంద్రయ్య సూచించారు. మంగళవారం తాండూర్ మండల కేంద్రంలోని కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. గ్రామంలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలి. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులు నిబంధనల ప్రకారం త్వరగా ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, ఇసుక కొరత లేకుండా సరఫరా చేయాలని ఆయన సూచించారు. వేసవిలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి నర్సరీలోని మొక్కలను పరిరక్షించాలని అన్నారు. వీధి దీపాలు పగలు వెలుగకుండా అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్తు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులను సమగ్రంగా అమలు చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ జ్యోత్స్న, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో విజయవంతమైన యూరాలజీ శస్త్రచికిత్సలు



**పెద్దపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యూరాలజీ విభాగంలో రెండు శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. కొలనూరు గ్రామానికి చెందిన 27 ఏళ్ల మహిళ కడుపు నొప్పితో ఆసుపత్రికి రాగా, వైద్యులు పరీక్షలు చేసి ఎడమ కిడ్నీలో 2 సెంటీమీటర్ల రాయి ఉన్నట్లు గుర్తించారు. దీనిపై పర్క్యూటేనియస్ నెఫ్రోలిథోటమీ శస్త్రచికిత్స విజయవంతంగా చేసి, డీజే స్టెంట్ అమర్చారు. అలాగే గోదావరిఖని ప్రాంతానికి చెందిన 45 ఏళ్ల మహిళ గతంలో కిడ్నీ రాళ్ల సమస్యతో డీజే స్టెంట్ అమర్చించుకున్నారు. ఈరోజు ఆమెకు శస్త్రచికిత్స చేసి స్టెంట్ తొలగించారు. ఈ ఆపరేషన్లలో యూరో సర్జన్ డాక్టర్ సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ భవాని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పాల్గొన్నారు. విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్య బృందాన్ని, ఓటి సిబ్బందిని సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్, కంటి శస్త్రచికిత్సలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ వంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సూపరింటెండెంట్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న సమయంలో సానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత విషయమై ఎవరైనా డబ్బులు అడిగినా లేదా ఇతర సమస్యలు ఎదురైనా నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా నన్ను నేరుగా సంప్రదించవచ్చు. లేకపోతే కంప్లైంట్ బాక్స్‌లో ఫిర్యాదు ఇవ్వవచ్చు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితం. ఎవరికీ లంచం ఇవ్వవద్దు అని డాక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు.

# బీరప్ప దేవాలయ అభివృద్ధికి 50 వేల విరాళం



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీశ్రీశ్రీ బీరప్ప కమరావతి దేవీల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ కొనసాగుతుంది. కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం ఆమనగల్లు మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ పరశురాముడు ఒగ్గు కథ కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి వీక్షించారు. గ్రామీణ కళలను కాపాడుకోవాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి తనవంతుగా 50వేల రూపాయల విరాళాన్ని నారాయణ అందించారు. సందర్భంగా దేవాలయ నిర్వాహకులు ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తెల్గమల్ల జంగమ్మ వెంకటయ్య, దేవాలయ నిర్వాహకులు కట్ట యాదయ్య, పోషమ్మ, ఆంజనేయులు, పర్వతాలు, రాములయ్య, నిట్ట కొండల్, చిక్కొండ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్స్ అసోసియేషన్ లీడర్ మిల్లులో వడ్ల మాయం





**కరీంనగర్ జిల్లా, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జిల్లాలో రైస్ మిల్లర్ల అక్రమాలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. అధికారుల అండదండలతో కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ (సివిల్ సప్లయ్ రైస్) ఎగవేసిన పలువురు మిల్లర్ల మిల్లుల్లో అప్పగించాల్సిన ధాన్యం గింజ కూడా కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో కొందరు మిల్లర్స్ అసోసియేషన్ నాయకులే సివిల్ సప్లయ్ అధికారులకు, డీఫాల్ట్ మిల్లర్లకు మధ్యవర్తులుగా వ్యవహరించి వ్యవహారాన్ని చక్కదిద్దారనే విమర్శలు ఉన్నాయి. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కీలక పదవిలో ఉన్న ఓ మిల్లర్, రెండు సంవత్సరాల క్రితం తీసుకున్న వడ్లను పక్కదారి పట్టించడమే కాకుండా, 2024--25లో ప్రభుత్వం కేటాయించిన సుమారు 19 వేల క్వింటాళ్ల ధాన్యంలో 12,500 క్వింటాళ్ల సీఎంఆర్ అప్పగించాల్సి ఉండగా కేవలం 6 వేల క్వింటాళ్ల బియ్యం మాత్రమే అప్పగించారు. మిగతా 6,500 క్వింటాళ్ల బియ్యం అప్పగించకపోవడంతో పాటు, మిల్లులో సుమారు 9,500 క్వింటాళ్ల ధాన్యం మాయమైనట్లు సమాచారం. అదేవిధంగా 2025 ఖరీఫ్‌లో మరో 30 వేల క్వింటాళ్ల ధాన్యం అప్పగించగా, అందులోనూ సగానికి పైగా మాయం అయినట్లు తెలుస్తోంది. మొత్తంగా 20 వేల క్వింటాళ్లకుపైగా ధాన్యం పక్కదారి పట్టించారని ఆరోపణలు ఉన్నాయి. మిల్లర్స్ అసోసియేషన్‌లో తన పదవిని అడ్డుపెట్టుకోవడంతో పాటు, ఓ ప్రముఖ రాజకీయ నేత తన క్లాస్‌మేట్ అంటూ అధికారులను మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. తాజాగా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవి కోసం పావులు కదుపుతున్న ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది.

## కమిషన్ల కోసమే టెండర్ల నిలిపివేతపై సిపిఐ ఆగ్రహం

**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో విలీన గ్రామాల అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టాల్సిన పనులకు టెండర్లు పిలిచినా, ఇప్పటి వరకు వాటిని ఓపెన్ చేయకుండా కొత్తగా టెండర్లు పిలవాలని పాలకవర్గం ప్రయత్నించడం పూర్తిగా కమిషన్ల కోసమేనని సిపిఐ నాయకులు తీవ్రంగా విమర్శించారు. సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజు మాట్లాడుతూ, గత సంవత్సరం సిడిఎంఏ అనుమతితో 87 అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. అందులో 25 పనులకు కాంట్రాక్టర్లు బిడ్ దాఖలు చేయలేదు. మిగిలిన 62 పనుల్లో కొన్ని సింగిల్ టెండర్లు వచ్చాయి. నిబంధనల ప్రకారం వచ్చిన టెండర్లను ఖరారు చేసి పనులు ప్రారంభించాలి. కానీ కొత్త




పాలకవర్గం మళ్లీ టెండర్లు పిలవాలని ప్రయత్నించడం దురుద్దేశపూరిత చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు నీతివంతమైన పాలన అందిస్తామని గొప్పలు చెప్పుకుంటూ, మరోవైపు కమిషన్ల కోసం టెండర్లను రద్దు చేసి తిరిగి ప్రక్రియను ప్రారంభించడం సిగ్గుచేటు. నగర అభివృద్ధిని కుంటిపడేయడం బాధాకరం. విలీన డివిజన్లలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే నిర్ణయం తీసుకుని పనులు ప్రారంభించాలి. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవు అని వారు హెచ్చరించారు.

## గ్యాస్ సరఫరాలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హెచ్చరించారు. మంగళవారం సీతారాంపూర్‌లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, గృహ వినియోగదారుల మరియు వాణిజ్య సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా వివరాలను పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేసి ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్య మరియు గృహ అవసరాల సరఫరా వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలి. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. స్టాక్ నిల్వలు, బుకింగ్ వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖకు తెలియజేయాలి అని ఆదేశించారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు ఉన్నారు.

## పెరిగిన వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్లు లేవు

### -- చెరుకూరు సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

**కల్వకుర్తి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



శ్రీశైలం--హైదరాబాద్ జాతీయ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారు లేరని చెరుకూరు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోయాయి. తుక్కుగూడ నుండి కల్వకుర్తి వరకు గత ఒక సంవత్సరంలో వందమందికి పైగా మృతి చెందారు. వందమందికి పైగా తీవ్ర గాయాల పాలయ్యారు. పెరిగిన వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు లేకపోవడం, ఉన్న రోడ్డుకు డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు. తుక్కుగూడ నుండి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారిగా నిర్మాణం చేయాలని స్థానిక ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కరీంనగర్ ,మార్చి 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్ బావుపేట గ్రామంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై భారీ అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐపీఎస్ అధికారి సోహం సునీల్, ఎస్‌హెచ్‌ఓ, సి.ఐ. కోటేశ్వరరావు హాజరయ్యారు. సోహం సునీల్ మాట్లాడుతూ,టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయి. గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదు, ఓటిపీలు ఎవరికీ షేర్ చేయకూడదు. ఏదైనా మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలి అని సూచించారు. అలాగే, యువత మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలి. గ్రామాన్ని నేరరహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజనేయులు, ఉప సర్పంచ్ కర్ణాకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా, పోలీసులు మరియు ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

## పారదర్శకమైన ఓటరు జాబితా కోసం రాజకీయ పార్టీలు సహకరించాలి



**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్.ఐ.ఆర్ -- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం చేపట్టిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించే బి.ఎల్.ఎల పాత్ర కూడా కీలకం. 1951 నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్.ఐ.ఆర్ నిర్వహించగా, చివరిసారిగా 2002--2004 మధ్య జరిగింది. ఈ సవరణ ద్వారా నిజమైన ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటాం అని వివరించారు. డూప్లికేట్ ఓటర్లు, మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, రెండు ఓట్లు ఉన్నవారి పేర్లు మాత్రమే తొలగిస్తారని, ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని, ప్రత్యేక సవరణ అనంతరం ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో రమేష్, బి.రమణారెడ్డి బిజెపి, అబ్దుల్లా అసీం, సయ్యద్ బర్కత్ అలీ, సయ్యద్ ఏఐఎంఐఎం, సాతినేని శ్రీనివాస్ బిఆర్ఎస్, ఈ.రవీందర్ టిడిపి, నాంపల్లి శ్రీనివాస్ బిజెపి, ఎం.వాసుదేవరెడ్డి సిపిఐఎం, రామిడి తిరుపతిరెడ్డి, వి.నర్సింగం ఐఎన్‌సి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి అన్నప్రసాదానికి స్టీల్ ప్లేట్లు అందచేసిన సుశీల ట్రస్ట్

**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



స్థానిక పద్మా నగర్ బైపాస్ రోడ్డు, మార్కండేయ నగర్ బతుకమ్మ గ్రౌండ్స్ పరిధిలోని శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా అన్నప్రసాద వితరణకు వాతావరణహిత నిర్ణయం తీసుకున్నారు. ప్లాస్టిక్ ప్లేట్లను పక్కనపెట్టి స్టీల్ ప్లేట్లను వినియోగించాలని ఆలయ సభ్యులు నిర్ణయించారు. వారి అభ్యర్థన మేరకు సుశీల ట్రస్ట్ తరఫున 25 స్టీల్ ప్లేట్లు, కాషాయ జెండాలు, భక్తులు కూర్చునేందుకు మాక్స్ అందజేశారు. ఈ అవకాశం కల్పించినందుకు ఆలయ సభ్యులకు ట్రస్ట్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# బ్రాహ్మణ సంఘ భవనానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలి



**దేవరకొండ,మార్చి 24. (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ కమిటీని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. నూతన కమిటీ లో గౌరవాధ్యక్షులుగా కురుమేటి బిక్షపతి శర్మ , అధ్యక్షులు మార్చాల శ్రీనివాస్ శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు వైద్యుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి సురభి కృష్ణమూర్తి శర్మ ,కోశాధికారి పాల సదాశివశర్మ ,ఉపాధ్యక్షులు గాదె గిరిధర్ రావు, ఆమనగంటి కిరణ్ కుమార్ సలహాదారులుగా ,నెమ్మి కంటి రమాశంకర్ ప్రభుత్వ న్యా యవాది, గట్టు ఇంద్రవరప్రసాద్ భవాని నిర్మాణ బాధ్యతలు కుర్మేటి వంశీకృష్ణ కాంట్రాక్టర్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంపా శశి కుమార్ ఉప్పల శ్రీనివాస్ శర్మ బహుగానం చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు

-ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.
-ప్రజా సమస్యలు పరిష్కరించడకుండా అణిచివేయడం దారుణం.
-బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ.





**దేవరకొండ,మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అరెస్టులతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ లు అన్నారు.మంగళవారం అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బిఆర్ ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని ఆయన వారు డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలు పరిష్కరించడకుండా అణిచివేయడం దారుణం అని ఆయన అన్నారు.ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలు 420 హామీ అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్ పొట్ట మధు,నేనావత్ నాగార్జున,తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్వీ నేతలను ముందస్తు అరెస్టు



**దేవరకొండ, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా గుర్రం సురేష్, బచ్చల రాము మాట్లాడుతూ, “అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు” అని విమర్శించారు.

# జాతిలో ఆత్మవిశ్వాసమే డాక్టర్‌జీ జీవన సందేశం



సంవత్సరాది---మనిషి జీవితంలో ఆశల కొత్త వెలుగు. రాబోయే కాలం సుఖసంతోషాలతో నిండాలని ప్రతి హృదయం కోరుకుంటుంది. కానీ ఈ ఉత్సాహంలో ఒక వాస్తవాన్ని మనం విస్మరిస్తాం---జీవిత ప్రయాణంలో మరో సంవత్సరం తగ్గిపోయిందన్న నిజాన్ని. ఈ ఆలోచన మనలో బాధను కాదు, బాధ్యతను రేకెత్తించాలి. మిగిలిన కాలాన్ని మరింత సార్థకం చేయాలనే సంకల్పమే నిజమైన సంవత్సరాది సందేశం. మన అంతఃకరణంలో పుడుతున్న ఉదాత్త భావాలు కేవలం ఆలోచనలుగానే మిగిలిపోతే వాటికి విలువ ఉండదు. అవి సమాజానికి చేరినప్పుడే జీవం పొందుతాయి. సేవ అనే భావం కాలపరిమితి గలది కాదు---అది ఆజీవన ధ్యేయం. ‘ఇంతవరకే చేస్తాను’ అనే ఆలోచన సేవాస్ఫూర్తికి విరుద్ధం. కర్తవ్యాన్ని జీవన లక్ష్యంగా స్వీకరించినప్పుడే వ్యక్తి నిజమైన సాధన వైపు పయనిస్తాడు. సమాజ ఔన్నత్యానికి సంఘటనే మూలం. సమాజంలోని ప్రతి వర్గానికీ చేరేలా సేవా కార్యక్రమాలు విస్తరించినప్పుడే సుస్థిరమైన మార్పు సాధ్యమవుతుంది. ఒక మహత్తర భావజాలం మహావృక్షంగా ఎదగడానికి వెనుక ఉన్న త్యాగం, కష్టం, నిబద్ధత మనకు మార్గదర్శకం కావాలి. ఆ ఆదర్శాలను కేవలం జ్ఞాపకాలుగా కాకుండా ఆచరణలో ప్రతిఫలింపజేయడం మన బాధ్యత. స్వశక్తి మీదే ఆధారం---ఇదే సమాజ నిర్మాణానికి పునాది. పరుల సహాయం కోసం ఎదురు చూసే సమాజం ఎప్పటికీ బలంగా నిలబడలేదు. స్వాభిమానం గల సమాజం తన అవసరాలను తానే తీర్చుకుంటుంది. లోపాలను గుర్తించి సరిదిద్దుకుంటుంది. చరిత్ర చెబుతున్న సత్యం ఇదే---ఐక్యతతో కూడిన సమాజమే శాశ్వతంగా నిలుస్తుంది. జీవితం శాశ్వతం కాదు. శరీరం ఒక సాధనం మాత్రమే. అది సమాజహితానికి వినియోగించినప్పుడే జీవితం సార్థకం అవుతుంది. శతాబ్దాల పాటు నిలిచే వృక్షం కంటే ఒక్కరోజు వికసించే పువ్వు అందంగా ఉండవచ్చు. కాల పరిమాణం కాదు---జీవిత విలువను నిర్ణయించేది మన కర్తవ్యమే. సంకటకాలమే మన నిజమైన పరీక్ష. కష్టాలు, నిర్బంధాలు మన సిద్ధాంతాలను బలపరుస్తాయి. చరిత్రలో వచ్చిన ప్రతి విఘ్నం సమాజానికి ఒక పాఠాన్ని నేర్పింది. ఆ పాఠాలే భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచాయి. ప్రతికూల పరిస్థితులలోనూ ముందుకు సాగే ధైర్యమే విజయం సాధించే మార్గం. స్వేచ్ఛకు విలువను అర్థం చేసుకున్నవారే నిజమైన ఆత్మవిశ్వాసాన్ని పొందగలరు. సౌకర్యాల కోసం బంధనాన్ని అంగీకరించడం జీవితం యొక్క సారాన్ని కోల్పోవడమే. కష్టాల్లోనూ స్వేచ్ఛను కాపాడుకునే ధైర్యమే వ్యక్తిని, సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది. ఆత్మవిశ్వాసం---అది విజయానికి మూలాధారం. దృఢ నిశ్చయంతో పలికిన మాట వాదనలను సైతం నిశ్శబ్దం చేస్తుంది. అదే విశ్వాసం కార్యానికి శక్తినిస్తుంది. ప్రజలు వెంటనే అంగీకరించకపోయినా, నిరంతర కృషితో సత్యాన్ని స్థాపించగలమన్న నమ్మకం అవసరం. తొందరపాటు కాదు---అంకితభావమే సాఫల్యానికి దారి. జీవితాన్ని అర్పించినవారే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. క్రమశిక్షణ, ఏకత్వం, సేవాభావం కలిసినప్పుడే సమాజం మహాశక్తిగా రూపుదిద్దుకుంటుంది. మొత్తంగా, డాక్టర్‌జీ జీవితం మనకు ఒక స్పష్టమైన మార్గాన్ని చూపిస్తుంది---ఆత్మవిశ్వాసం, స్వశక్తి, సమాజసేవ, అంకితభావం. ఈ విలువలను ఆచరణలో పెట్టినప్పుడే వ్యక్తి, సమాజం, దేశం ఉన్నతికి చేరుకుంటాయి.

**వ్యాసకర్త**
**చెరుకు జంగయ్య గౌడ్**



# చారిత్రక పెద్ద మునిగల్ (ఎస్ టి) రిజర్వ్ నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి

**రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ & నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ డిమాండ్.**



**దేవరకొండ మార్చి 24. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్గొండ జిల్లా పశ్చిమ ప్రాంత గిరిజన తండాల రాజకీయ భవిష్యత్తు మరియు సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ & నేషనల్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్ మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ కేంద్రంగా ఉండి ప్రస్తుతం ఉనికి కోల్పోయిన ‘పెద్ద మునిగల్’ను తిరిగి నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 1950 మరియు 60వ దశకంలో పెద్ద మునిగల్ ఒక స్వతంత్ర రాజకీయ కేంద్రంగా, శక్తివంతమైన నియోజకవర్గంగా సేవలందించిన చరిత్ర ఉందని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈ ప్రాంత గిరిజనులు తమ వేలాది ఎకరాల సారవంతమైన భూములను, తమ పూర్వీకుల ఆవాసాలను మరియు సర్వస్వాన్ని త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆనాడు ప్రాజెక్టు ముంపు వల్ల ప్రజలు వికేంద్రీకరణకు గురయ్యారనే సాకుతో, 1970ల తర్వాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో పెద్ద మునిగల్ నియోజకవర్గ హోదాను రద్దు చేయడం గిరిజన జాతికి జరిగిన తీరని చారిత్రక అన్యాయమని, రాష్ట్రం సుభిక్షం కావడం కోసం మేము చేసిన త్యాగానికి ప్రతిఫలంగా మా రాజకీయ గుర్తింపునే కోల్పోవాల్సి రావడం అత్యంత బాధాకరమని బాబురామ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రస్తుతం దేవరకొండ మరియు నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో ముక్కలు ముక్కలుగా విడిపోయి, సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న చందంపేట, నేరడుగొమ్ము, డిండి (గుండ్లపల్లి) మరియు పెద్ద మునిగల్ మండలాలను ఏకం చేసి, ‘పెద్ద మునిగల్’ కేంద్రంగా నూతన ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయడమే ఇప్పుడున్న ఏకైక పరిష్కారమని ఆయన ప్రతిపాదించారు. ఈ నాలుగు మండలాల్లో 65 శాతానికి పైగా గిరిజన (ఎస్ టి) జనాభా ఉంది కాబట్టి, రాజ్యాంగబద్ధంగా మరియు సామాజిక న్యాయం ప్రకారం దీనిని తప్పనిసరిగా రిజర్వ్ సీటుగా ప్రకటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, భౌగోళికంగా దేవరకొండ నియోజకవర్గం చాలా విస్తృతమైనది కావడంతో మారుమూల తండాల ప్రజలు ఒక చిన్న పని కోసం 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల పాలన ప్రజలకు చేరువ కావడం లేదని ఆయన విశ్లేషించారు. మా భూములిచ్చాం, మా ఊర్లనిచ్చాం.. కానీ మా రాజకీయ ఉనికిని వదులుకోమని, 1970ల నాటి మా నియోజకవర్గ వైభవాన్ని మరియు మా చారిత్రక హక్కులను తిరిగి సాధించుకునే వరకు రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ తరపున మా పోరాటం ఆగదని, రాబోయే డీలిమిటేషన్ కమిషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ విన్నపాన్ని సానుకూలంగా పరిశీలించి పెద్ద మునిగల్‌ను కొత్త ఎస్టీ నియోజకవర్గంగా ప్రకటించాలని కేతావత్ బాబురామ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# భూగర్భ జలాల పెంపుపై దృష్టి సారించాలి

**వెల్దండ, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ భూగర్భ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం ఎన్జీఓ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ జిల్లా అధికారి డి. దివ్య జ్యోతి, వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలు భూగర్భ జలాలను రక్షించుకోవాలని సూచించారు. ఎన్జీఓ ఆర్డీఓ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ, “భూగర్భ జలాల




పెంపు, సంరక్షణపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచవచ్చు” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి మంజుల, ఉపసర్పంచ్ ఎర్ర శీను ముదిరాజ్, ఇరిగేషన్ ఏఈ మాల్యా, మాజీ ఉపసర్పంచ్ క్యాసరపు వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి, రంగనాథం, రేవల్లి మనస రాజు, ముదికొండ కవిత రమేష్, పసునోజు వాణి, పురుషోత్తం, మారేపల్లి మంజుల శ్రీను, పిల్లి దేవేందర్ ముదిరాజ్, శిరుశనగండ్ల శేఖర్, జంగిలి ఆనంద్, రవీందర్ రెడ్డి, రషీద్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, కృపానందం, బొద్దం కృష్ణ రెడ్డి, రాజు, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిగేడులో రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంకల్పంతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు చేపట్టిన 100 రోజుల రీడింగ్ క్యాంపెయిన్ అక్షరయజ్ఞంలా కొనసాగుతోంది. ఈ మహత్తర ఆశయానికి ప్రతిరూపంగా, ఎలిగేడు మండల విద్యా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్' పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి నరేంద్ర చారి మాట్లాడుతూ, "పుస్తక పఠనంతో విద్యార్థుల్లో జ్ఞానం పెరుగుతుంది. పాఠశాల స్థాయి నుంచి మండల స్థాయికి చేరుకున్న ఈ పోటీలు అక్షర పండుగను తలపిస్తున్నాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిని నిస్సి క్రిష్టిన



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండల కేంద్రంలోని పి హెచ్ సి లో సోమవారం గ్రామస్తులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిస్టిన్ మాట్లాడుతూ, "ప్రజలందరూ టీబీ వ్యాధి లక్షణాలు, చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి. టీబీ అంతం -- మన పంతం అనే నినాదంతో క్షయ వ్యాధి నివారణ చర్యలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి" అని సూచించారు. కార్యక్రమంలో క్షయ ట్రీట్మెంట్ సూపర్వైజర్ వజ్ర సురేందర్, హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మణ్, నాగమణి, సర్పంచ్ కప్పల ప్రవీణ్, గ్రామ కార్యదర్శి అంజలి, ఏఎన్ఎంలు దేవేంద్ర, శిరీష, అంగన్వాడీ టీచర్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్వీ పిలుపు నేపథ్యంలో ఎలిగేడు మండలంలోని బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకుడు బాసంపల్లి వినోద్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి. అలాగే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి" అని అన్నారు. అరెస్టయిన వారిలో అడ్డగుంట ప్రదీప్, కే. మహేష్, జి. వినోద్ ఉన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యం

-- నారాయణపల్లె సర్పంచ్



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నామని నారాయణపల్లె సర్పంచ్ రంగు లత--శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు జేసీబీతో కాలువ తీయించారు. రోడ్డుకు ఇరువైపులా కరెంట్ పోల్స్ వేయుటకు అడ్డంగా ఉన్న తమ్మ చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల సహకారంతో అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్తిరెడ్డి బాపురెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాపయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అధికార వికేంద్రీకరణకు దిశానిర్దేశం

**-నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణతో నూతన శకానికి నాంది**



సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపి, ప్రభుత్వ పథకాల అమలులో జాప్యాన్ని తగ్గిస్తూ ప్రజలకు శాసన వ్యవస్థను మరింత చేరువ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టింది. "నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ" అనే ఆలోచనతో ప్రజాస్వామ్య వ్యవస్థను సమకాలీన అవసరాలకు అనుగుణంగా మార్చేందుకు ముందడుగు వేసింది. దేశంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా లోకసభ, శాసనసభ నియోజకవర్గాల సంఖ్య పెరగకపోవడం వల్ల ప్రజాపాలనలో కొంత అంతరాయం ఏర్పడుతోంది. విస్తారమైన భౌగోళిక పరిధులు, అధిక జనసాంద్రత కారణంగా ప్రజా సమస్యలు శాసన వ్యవస్థకు చేరడంలో ఆలస్యం అవుతోంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అవసరం అనివార్యమైంది. ఈ పరిణామాన్ని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం మేర పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జనాభా ప్రాతిపదికగా మాత్రమే నియోజకవర్గాలను పెంచితే ఉత్తరాది రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యం దక్కే అవకాశం ఉంది. దీనివల్ల కేంద్ర రాజకీయాల్లో సమతౌల్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా సమానత్వాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సముచితమైనదిగా భావించవచ్చు. ప్రస్తుతం లోకసభలో ఉన్న 543 స్థానాలు 816కి పెరగనున్నాయి. అలాగే తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు 179కు చేరనున్నాయి. ఈ మార్పులు అమలులోకి వస్తే ప్రజలకు మరింత చేరువైన పాలన సాధ్యమవుతుంది. కొత్త రాజకీయ అవకాశాలు సృష్టించబడటంతో పాటు ప్రజా ప్రతినిధుల సంఖ్య పెరగడం ద్వారా శాసన వ్యవస్థలో చురుకుదనం పెరుగుతుంది. భారత రాజ్యాంగంలోని అధికరణలు 81(3), 170(3) ప్రకారం 2026 తర్వాత జరిగే జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డిలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుతో 2029 ఎన్నికల నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. అదేవిధంగా, మహిళలకు శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే నిర్ణయం కూడా ప్రజాస్వామ్యాన్ని మరింత సమగ్రంగా మార్చే దిశలో కీలక అడుగుగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ప్రక్రియ సజావుగా సాగాలంటే రాజకీయ పక్షపాతాలకు అతీతంగా వ్యవహరించడం అత్యంత అవసరం. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని సమగ్ర చర్చలతో ముందుకు సాగితేనే ఈ సంస్కరణలు విజయవంతం అవుతాయి. నాటి మూస పద్ధతులను విడిచిపెట్టి, నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సమర్థవంతమైన శాసన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉంది. లోకసభ, శాసనసభలు ప్రజా సంక్షేమానికి అంకితమైన వేదికలు. ఇవి వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, దేశ అభివృద్ధి కోసం పనిచేయాలి. అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో ముందుకు వచ్చి దేశానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకుంటేనే ప్రజాస్వామ్యం సార్థకమవుతుంది.

--- గోరుపాటి శంకర్
అసోసియేట్ ఎడిటర్, నీలగిరి ఎక్స్ ప్రెస్.
ఎం.ఎ తెలుగు, ఉస్మానియా విశ్వవిద్యాలయం;
ఎంసీజే.



## మహిళా పోలీసుల సాధికారతకు షీ లీడ్స్ 2026







**కరీంనగర్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహిళా పోలీసు అధికారుల నైపుణ్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు కరీంనగర్ పోలీస్ ఆధ్వర్యంలో అస్త్ర కన్వెన్షన్‌లో షీ లీడ్స్ -- 2026 కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సదస్సును ప్రారంభించి, సమాజ రక్షణలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని, సేవా భావంతో బాధ్యతలు నిర్వర్తించాలని ప్రోత్సహించారు. రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా అధికారుల మనోధైర్యం, ఆరోగ్యం, విధుల నిర్వహణపై ప్రత్యేక చర్చలు జరిగాయి. డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ కలాం ప్రసంగం ద్వారా ధైర్యాన్ని నింపగా, శ్రీమతి దీప్తి పోషకాహారం, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఏసీపీ మాధవి బాధితులు, నిందితులు, ఆందోళనకారులతో వ్యవహరించే తీరుపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం వైద్య శిబిరంలో జనరల్ చెకప్, గైనకాలజీ సంప్రదింపులు, క్యాన్సర్ నిర్ధారణ, నేత్ర పరీక్షలు నిర్వహించారు. చివరగా పాల్గొన్న వారికి బహుమతులు అందజేసి అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వేణుగోపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కిరణ్ కుమార్, మహిళా అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకా తప్పక వేయించాలి

**-- పశువైద్యాధికారిణి ఝూన్సీ**



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పశువులకు గాలికుంటు నివారణ టీకా తప్పక వేయాలని పశు వైద్యాధికారిణి ఝాన్సీ సూచించారు. ఎలిగేడు మండలం నారాయణపల్లిలో మంగళవారం గ్రామంలో 102 పశువులకు గాలికుంటు నివారణ టీకా వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పశువుల ఆరోగ్య పరిరక్షణకు గాలికుంటు నివారణ టీకా అత్యంత అవసరం. ప్రతి రైతు దీనిపై అవగాహన కలిగి, పశువులకు సమయానుకూలంగా టీకాలు వేయించాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు లత--శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ కొత్తిరెడ్డి బాపురెడ్డి, గ్రామ కార్యదర్శి పాపయ్య, వెటర్నరీ అసిస్టెంట్ శంకర్, గోపాలమిత్ర సమ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా స్వామి నియామకం



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి స్వామిని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు సంతోషంగా ఉంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్‌రావుకు, పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ డా. రవి రాథోడ్‌కు ఉత్తమ ప్రతిభా అవార్డు




**మహబూబాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ క్షయ వ్యాధి (టీబీ) దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్‌కు టీబీ నియంత్రణ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా డా. రవి రాథోడ్ మాట్లాడుతూ, "టిబి నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు వినియోగించుకోవాలి. లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలి. టిబి పూర్తిగా నయం అయ్యే వ్యాధి. నిరంతరంగా మందులు వాడటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని సూచించారు. జిల్లాలో టిబి కేసులను గుర్తించడం, సమయానికి చికిత్స అందించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాల్లో వైద్య సిబ్బంది సమిష్టి కృషి ఫలితంగా ఈ పురస్కారం లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ టిబి పై అపోహలను విడిచిపెట్టి ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


## బాల్యం బలి కావద్దు

**-- భవిష్యత్తు అంధకారం కావద్దు**



**మహబూబాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజు కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. "భారత రాజ్యాంగం కల్పించిన ఉచిత, నిర్బంధ విద్య హక్కు ప్రాథమిక హక్కులలో భాగం. విద్యార్థినులందరూ అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పలు లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్రమ్మ, వైస్ ప్రిన్సిపల్ నాగవల్లి, బోధన సిబ్బంది నాగవల్లి, ఉమ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడు అరెస్టు



**మహబూబాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి లోబరుచుకొని గర్భవతిని చేసిన నిందితుణ్ణి మహబూబాబాద్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... నిందితుడు ఎండీ. మౌలానా (20), కంకరబోర్డు, మహబూబాబాద్ నివాసి. స్థానిక ఫోటో స్టూడియోలో పని చేస్తున్న అతను, ఫోటో కోసం వచ్చిన బాలికను మాయ మాటలు చెప్పి లోబరుచుకొని సంవత్సరం కాలంగా సంబంధం కొనసాగించాడు. బాలిక తీరులో మార్పు గమనించిన తల్లిదండ్రులు నిలదీయగా అసలు విషయం బయటపడింది. తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మంగళవారం నిందితుణ్ణి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

## ఎస్సీడిడి మినిస్టీరియల్ ఫోరం డైరీని ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ.





**-ఎంతో అందంగా...డైరీ చూడముచ్చట గా - ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ వెక్కిరాల..**

**-సర్వీస్ మ్యాటర్స్, జీవోలతో డైరీ... రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణకు ధన్యవాదములు**

**- ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ కొల్లి లత...**

ఖమ్మం జిల్లా బ్యూరో,మార్చ్ 24, నీలగిరి ఎక్స్‌ప్రెస్): షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ డైరీ 2026 ను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, ఐ.ఏ.ఎస్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కొల్లి లత మాట్లాడుతూ సంఘము ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే డైరీని ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని వెలువరించడం వెనుక ఎంతో శ్రమ ఉందని, ఇందుకోసశీ అహర్నిశలు శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ కు ధన్యవాదములు తెలియజేసారు. ఇందులో ఉద్యోగులకు సంబందించిన సర్వీస్ మ్యాటర్స్, జీవోలు ఎన్నో ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవా లని ఆమె కోరారు. సంఘం కొరకు పని చేస్తే గుర్తింపు, గౌరవం లభిస్తాయని అన్నారు. అంతేకాక ఆత్మ సంతృప్తి లభిస్తుందని అన్నారు. ఎస్సీడిడి స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ కన్వీనర్, టీఎన్జీవో సీనియర్ నాయకుడు మరియు ఖమ్మం జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వెక్కిరాల మాట్లాడుతూ అందరికి ఉపయోగపడేలా డైరీ ని అచ్చు వేయించటం ఎన్నదగిన అంశమని, ఎంతో అందంగా తీర్చిదిద్దిన డైరీ చూడముచ్చట గా ఉందని కొనియాడారు.

ఒక్క వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కే కాకుండా, మిగతా ఉద్యోగుల అందరికీ ఉపయోగపడేలా డైరీ ని రూపొందించడం కొనియాడదగ్గ అంశమని శ్రీనివాస్ వెక్కిరాల అభినందించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లత సూర్యాపేట నుండి వచ్చి డైరీ ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న తీరు ఆమెకు యూనియన్ పై ఉన్న నిబద్దత ను తెలియజేస్తున్నదని శ్రీనివాస్ వెక్కిరాల పొగడ్తలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర సలాదారులు యం.డి.రహీముద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.డి.అస్లాం ఖాన్, ఖమ్మం ఉప సంచాలకుల కార్యాలయం సీనియర్ అసిస్టెంట్లు వేముల శంకర్, జూనియర్ అసిస్టెంట్లు యం.డి. ఫాతిమా ఫర్వీన్, టి.వెంకటేశ్వర్లు, యం.విజయలక్ష్మి, కే.రమ్య, పి.రాకేష్ , రంగు రమ, ఎస్.రవి. డి.ఈ.ఓ ఎస్.కళ్యాణ్, సునీత, సీతారాములు, శ్రీనివాస్, వినోద్ తదితరులు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పెషలిస్ట్ వైద్య శిబిరం విజయవంతం

**-- డీఎంహెచ్ఓ డా. కె. రవికుమార్ నాయక్**

**వెల్దండ, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల ఆరోగ్య మిషన్లో భాగంగా వెల్దండ మండల కేంద్రంలో నిర్వహించిన స్పెషలిస్ట్ వైద్య శిబిరం విజయవంతంగా సాగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్ శిబిరాన్ని పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి నుంచి వచ్చిన స్త్రీరోగ నిపుణులు, శిశు వైద్యులు, ఎముకల వైద్యులు, కంటి వైద్యులు, దంత వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు పాల్గొని వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స, మందులను అందించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు గ్రామాల వద్దే అందుబాటులోకి వస్తున్నాయని ఆయన



పేర్కొన్నారు. అదేవిధంగా ప్రపంచ క్షయ వ్యాధి నియంత్రణ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం రెండో దశలో భాగంగా 14 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ టిబి స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. టిబి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని, సమయానికి చికిత్స తీసుకుంటే టిబి పూర్తిగా నయం అవుతుందని వివరించారు. "టిబి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలి. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే టిబిని పూర్తిగా నిర్మూలించగలము" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. భీమా నాయక్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ వైద్య బృందం డా. సమీరా, డా. ప్రమోద్, డా. సాయి తేజ, డా. లత, డా. స్ఫూర్తి, డా. ఖదీర్, స్థానిక వైద్యాధికారి డా. సింధు, పర్యవేక్షణ అధికారులు మురళీకృష్ణ, మనోజ్, కవిత, సుమిత, ప్రమోద్, డిస్ట్రిక్ట్ వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్ అనిత, ల్యాబ్ టెక్నీషియన్లు శ్రీనివాస్, లక్ష్మణ్, గోవర్ధన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని బాలలీలలు అజరామరం



**మానుకోట, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానుకోటలోని శ్రీరామాలయంలో జరుగుతున్న 68వ శ్రీ సీతారామ వసంత నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచనంలో భాగంగా గోవర్ధన శ్రీనివాసమూర్తి "శ్రీకృష్ణలీలలు" అంశంపై భక్తులకు ఉపన్యాసం అందించారు. శ్రీకృష్ణుని బాలలీలలు, గోపికాభక్తి, గోవర్ధన గిరి ధారణ, కాళీయ మర్దనం వంటి లీలల ఆధ్యాత్మిక తాత్పర్యాన్ని సవివరంగా వివరించారు. భక్తి, ధర్మం, నిస్వార్థ ప్రేమ వంటి విలువలను ఈ లీలలు ఎలా ప్రతిబింబిస్తున్నాయో ఆయన స్పష్టంగా తెలియజేశారు. మహోత్సవ కమిటీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని కోరింది.

## చీపునుంతల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తలకొండపల్లి, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని గ్రామ నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా మలే రామచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మిడతా శేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడిగా బత్తుల మల్లేష్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోస్కె శ్రీశైలం బాధ్యతలు చేపట్టారు. ఈ విధంగా 60 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ అధ్యక్షులు ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతారని తెలిపారు. నూతన అధ్యక్షుడు మలే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి ప్రథంలో ముందుకు సాగుతుంది. కల్వకుర్తి నియోజకవర్గం కూడా ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యం సహా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోంది. మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అందరం ఐక్యమత్యంతో కృషి చేస్తాం" అని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, నాయకులు వెంకట్రాజీ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పించండి

-- కూలీల విజ్ఞప్తి



**ఎలిగేడు, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని ఉపాధి హామీ కూలీలు మంగళవారం స్థానిక సర్పంచ్ కప్పల ప్రవీణ్, గ్రామ కార్యదర్శి అంజలిని కలిసి తమకు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ మహిళా కూలీలు మాట్లాడుతూ, "పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. మాకు పనులు కనిపించి జీవనోపాధి చూపించాలి" అని కోరారు.

# పెట్రోల్ బంకుల వద్ద బారులు



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం పెట్రోల్, డీజిల్ కోసం జనం బారులుతీరారు. యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో పాటు ఆయిల్ కొరత వస్తుందని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరగటంతో బంకు లలో పెట్రోల్ అయిపోతుందననే భయంతో ప్రజలు డ్రమ్ములు, క్యాన్లతో బారులుదీరారు. దీంతో పలు బంకులో పెట్రోల్ అయిపోవడంతో యజమానులు నోస్టాక్ బోర్డులు పెట్టారు.

# అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు గంగా భవాని కాలనీలో ఆ వార్డు కౌన్సిలర్ ఎనుమల రమేష్ మంగళవారం స్థానికులతో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మద్దూరి రమేష్, వాటర్ బాబా, సైదులు, విజయ్, శివ, దేరంగుల శ్రీను, నరేష్, ఆకుల కిరణ్, ఆకుల వినోద్, సాయికుమార్, పాతకోట శివ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన గొల్ల రమేష్ సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మృతుడు రమేష్ ఇంటికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. తనవంతు సహాయంగా 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, రాఘయిపల్లి సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ భీమయ్య, మాజీ ఉప సర్పంచులు నరసింహ, నరసింహ, నాయకులు మైసయ్య, శ్రీను, లాలయ్య, కొండల్, రమేష్, అలీల్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, జంగయ్య, జంగ్లీ ఆనంద్, బాలకృష్ణ, సతీష్, కుమార్, శివ, గణేష్, భారత్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ సురేష్ జజ్జానీ



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని లస్కర్ గూడా గ్రామపంచాయతీ పరిధిలో ఎవరెస్ట్ క్లబ్ సభ్యులు లయన్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరాన్ని జిల్లా మాజీ గవర్నర్లు జి చెన్న కిషన్ రెడ్డి, లయన్ జూలూరి రఘు తో కలిసి జిల్లా గవర్నర్ జిల్లా వైస్ గవర్నర్ సురేష్ జిజ్జాని ప్రారంభించారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటాయని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలను మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలన్నారు. మానవసేవయే మాధవసేవ అని ఆయన పిలుపునిచ్చారు. మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు మధుమోహ (షుగర్) సాధారణ వైద్య పరీక్షలు గుండె సంబంధిత 2డి ఈకో పరీక్షలను నిర్వహించారు. శిబిరంలో 276 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసినట్లు క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా నాణ్యమైన సేవలు అందించడం ఆరోగ్యం పై అవగాహన పెంపొందించడం చాలా మంచి కార్యక్రమం అని సురేష్ జిజ్జాని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని తెలిపారు. సేవా కార్యక్రమంలో సేవలందించిన వైద్యుల బృందాన్ని ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వైద్య బృందం డా. వి దామోదర్ రెడ్డి, లయన్ డాక్టర్ వి వెంకటరెడ్డి, లయన్ డాక్టర్ బి మహేశ్వర్ రెడ్డి, యశోద సూపర్ స్పెషాలిటీ వైద్య బృందం మరియు శ్రీ నేత్రాలయ మిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. శిబిరంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంపత్ జనార్దన్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎవరెస్ట్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్బయ్య, కార్యదర్శి అరవింద్ కుమార్, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా చైర్మన్లు కందే ఓంకారం, జూలూరి రమేష్, కటిక శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గుజ్జరి నరసింహ, బుచ్చయ్య, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై దృష్టి సారించాలి

- సర్పంచుల సంఘం
రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
మాదకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాలలో గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం, కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవికి హైదరాబాద్ ఎక్సైజ్ భవన్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం గ్రామీణ ప్రాంతాల్లో యువతపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి మరియు ఇతర డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, నేరాల పెరుగుదల,రోడ్డు ప్రమాదాలు వంటి అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు. అలాగే ఈ మండలాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, డ్రగ్స్ కదలికలను అరికట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువతను మాదకద్రవ్యాల ప్రమాదాల గురించి చైతన్యపరచాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టడం అవసరమని తెలిపారు.
ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖలు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మాత్రమే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనగలమని ఆయన అభిప్రాయపడినట్లు, సానుకూలంగా స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ ఇట్టి విషయంపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# "రోజూ ప్రాణాలు పోతున్నాయి... ఇంకెంత కాలం?"

అసెంబ్లీలో రోడ్డు ప్రమాదాలపై
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ఆవేదన



**హైదరాబాద్, మార్చి 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అసెంబ్లీలో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ అంశాన్ని ప్రత్యక్షంగా, స్పష్టంగా ప్రస్తావిస్తూ సభ దృష్టిని ఆకర్షించారు. "రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి... అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు... ఇంకెంత కాలం ఇలా చూస్తూ ఉండాలి?" అంటూ ఆయన గళం వినిపించింది. హైదరాబాద్--శ్రీశైలం రహదారిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను ప్రస్తావిస్తూ, "ఆ రోడ్డు చాలా సన్నగా ఉంది... మలుపులు ఎక్కువగా ఉన్నాయి... డ్రైవ్ చేయడమే ప్రమాదంగా మారింది" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రయాణం ప్రజలకు భయంకర అనుభవంగా మారిందని ఆయన స్పష్టం చేశారు.
"రోడ్లు విస్తరించాలి... ముఖ్యంగా ఈ హైవేను ఆరు లేన్లుగా చేయాలి... అప్పుడే ప్రమాదాలు తగ్గుతాయి" అంటూ ఆయన స్పష్టమైన డిమాండ్ చేశారు. రహదారి అభివృద్ధి విషయంలో ఆలస్యం ప్రాణ నష్టానికి దారితీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ స్థాయిలో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు. "గ్రామాల్లో రోడ్లు పాడైపోయాయి... గుంతలు ఉన్నాయి... కల్వర్టులు పూర్తి కాలేదు... ఇవన్నీ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి" అంటూ వాస్తవ పరిస్థితిని సభ ముందుంచారు. అభివృద్ధి పనులు పూర్తి చేయకపోవడం ప్రజల ప్రాణాలతో ఆటలాడటమేనని వ్యాఖ్యానించారు. రోడ్డు ప్రమాదాలకు కేవలం డ్రైవర్లను మాత్రమే బాధ్యులను చేయడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. "సైన్‌బోర్డులు లేవు... లైటింగ్ లేదు... ట్రాఫిక్ నియంత్రణ సరిగా లేదు... ఇవన్నీ కలిసి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి" అంటూ పాలనా లోపాలను ఎత్తిచూపారు.
"ప్రమాదకర ప్రాంతాలను గుర్తించాలి... వెంటనే చర్యలు తీసుకోవాలి... ప్రజల ప్రాణాలు కాపాడాలి" అంటూ ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో వినిపించిన ఈ గళం కేవలం విమర్శ కాకుండా ప్రజల ఆవేదనకు ప్రతిబింబంగా నిలిచింది.

# అంగన్వాడీ భవనాలు వేగంగా పూర్తి చేయాలి

- ఎంపీడీఓ కుసుమ మాధురి



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మండలంలోని మంగళపల్లి, చెన్నకేశవకాలనీ, చింతలపల్లి నిర్మాణంలోని 2 అంగన్వాడీ, 1 వివో భవనాన్ని ఎంపీడీఓ కుసుమ మాధురి పరిశీలించారు. పంచాయతీ రాజ్ పనులను మార్చి 31 లోపు పూర్తి చేసి ఏప్రిల్లో ప్రారంభించాలని సర్పంచ్లను ఆదేశించారు. రూ.70 లక్షల మెటీరియల్ బిల్లుల చెల్లింపులను ఏఈ అభిషేక్, ఎపీఓ మాధవరెడ్డి ద్వారా చేపట్టాలని నిర్ణయించారు. గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మంగళపల్లి సర్పంచ్ మౌనిక శివ, చింతలపల్లి సర్పంచ్ కొప్పు యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు పవన్ రెడ్డి, గాయత్రీ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ పనులు నిలిపివేయాలి వినతి



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తాండలో చేపడుతున్న మైనింగ్ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ ఛైర్మెన్ పత్యనాయక్, వైస్ ఛైర్మన్ తల్లోజు గీత ఆచారి, కమిషనర్ శంకర్ నాయక్ లకు తాండ గ్రామస్తులు, రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాకిబండ తాండా సమీపంలోని గుట్టపై జరుగుతున్న మైనింగ్ పనులను వెంటనే నిలిపివేయాలని, మైనింగ్ కార్యకలాపాల వల్ల తమ వ్యవసాయ భూములు నష్టపోతాయని, బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లకు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రీన్ ఫీల్డ్ రోడ్ నిర్మాణంలో భాగంగా తమ భూములను కోల్పోయామని, మిగిలిన భూమి కూడా మైనింగ్ వల్ల ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. కావున మైనింగ్‌కు అనుమతులు ఇవ్వకుండా, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులను రక్షించాలంటూ కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పత్య నాయక్, పాండు నాయక్, ప్రశాంత్ నాయక్, మణిపాల్ నాయక్, రవి రాథోడ్, వినోద్ నాయక్, హరి నాయక్ తదితరులు ఉన్నారు.

# సీఐ వెంకటేశ్వర్లు కు ఘన సన్మానం



**ఆమనగల్లు, మార్చి 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు ను మంగళవారం మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పులబోకే అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పట్టణంలో అందరు కలిసిమెలిసి ఉండాలని, శాంతిభద్రతలకు అందరు సహకరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. అనేలైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవ్వరైనా అనుమాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీధర్ నాయక్, రవీందర్, రవి, రమేష్, హర్యా తదితరులున్నారు.

# బార్ కౌన్సిల్ సభ్యులుగా విజయం సాధించిన జగదీశ్వర్‌రావుకు న్యాయవాదుల ఘన సన్మానం






**హైదరాబాద్, మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర న్యాయవాద సమాజంలో ప్రాధాన్యమైన బార్ కౌన్సిల్ ఎన్నికలు సుదీర్ఘ ప్రక్రియ అనంతరం విజయవంతంగా పూర్తయ్యాయి. జనవరి 30న జరిగిన ఈ ఎన్నికలు న్యాయవృత్తిలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించాయి.మొత్తం 23 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండగా రాష్ట్రవ్యాప్తంగా 203 మంది అభ్యర్థులు పోటీలో నిలవడం ఈ ఎన్నికల తీవ్రతను స్పష్టం చేసింది. తెలంగాణలోని 114 కోర్టుల పరిధిలో సుమారు 39,500 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించారు. ఫలితాల్లో 18 మంది పురుషులు, 5 మంది మహిళలు విజయం సాధించి సభ్యులుగా ఎన్నిక కావడం విశేషం. ఫిబ్రవరి 10న ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మంగళవారం పూర్తయింది.ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం సాధించిన శ్రీ డి. జగదీశ్వర్‌రావును న్యాయవర్గ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. న్యాయరంగంలో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో మాజీ ఉన్నత న్యాయస్థానం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, తెలంగాణ అవోపా అధ్యక్షుడు సముద్రాల రమేష్, రిటైర్డ్ ఎస్పీ పోల విజయ్‌కుమార్, హైకోర్టు అడ్మినిస్ట్రేటర్ జనరల్ సోమ శ్రీనివాస్, పబ్బ రమేష్, కొక్కొండ శ్రీనివాస్, క్రాంతి కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కాశ్మీర్ వేర్పాటువాద నేత ఆసియా అంద్రాబీకి జీవిత ఖైదు..

-ఉపా చట్టం కింద శిక్ష ఖరారు



**న్యూఢిల్లీ : మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాశ్మీర్ వేర్పాటువాద నాయకురాలు, దఖ్తరన్ ఇ మిల్లట్ సంస్థ చీఫ్ ఆసియా అంద్రాబీ అనే మహిళకు ఢిల్లీ కోర్టు మంగళవారం జీవిత ఖైదు విధించింది. అలాగే ఆమె అనుచరులైన సోఫి ఫెహ్మీదా, నహిదా నస్రీన్‌కు 30 ఏళ్ల జైలు శిక్ష విధించింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం (యూఏపీఏ/ఉపా) కింద ఎన్ఐఏ నమోదు చేసిన కేసులో, అడిషనల్ సెషన్స్ జడ్జ్ చందర్ జిత్ సింగ్ ఆధ్వర్యంలోని ధర్మాసనం తాజా తీర్పు వెలువరించింది.దేశం నుంచి జమ్మూ కాశ్మీర్‌ను విడగొట్టేందుకు కుట్రలు పన్నడం, దేశానికి వ్యతిరేకంగా పోరాడటం వంటి నేరాల కింద వీరికి కోర్టు ఈ శిక్ష విధించింది. ఉగ్రవాద సంస్థలతో వీరికి సంబంధాలున్నట్లు తేలింది. నిందితులు దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డట్లు ఆరోపించింది. కొంతకాలంగా ఈ కేసుపై వాదనలు కొనసాగాయి. గత జనవరి 14న వీరిపై మోపిన నేరాల్ని కోర్టు గుర్తించింది. ఈ సందర్భంగా నిందితులు ముగ్గురికి కఠిన శిక్ష విధించాలని కోర్టును ఎన్ఐఏ కోరింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలకు పాల్పడాలనుకునే మిగతావారికి ఈ శిక్ష ఒక సందేశం కావాలని ఎన్ఐఏ కోర్టుకు విజ్ఞప్తి చేసింది. సెక్షన్ 20, 38, 39, 153 ఏ, 153బి, 120బి, 505, 121ఏ వంటి సెక్షన్ల కింద నిందితులకు కోర్టు తాజా శిక్ష ఖరారు చేసింది. ఆసియా కాశ్మీర్‌ను భారత్ నుంచి వేరు చేయడానికి వేర్పాటువాద ఉద్యమాన్ని నడిపించింది. ఒక మహిళా సంస్థ ద్వారా కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో కలపాలనే లక్ష్యంతో కుట్రలు చేసింది. అలాగే షరియా చట్టాన్ని సమర్థించింది. గతంలో అనేక ఆరోపణలపై ఆసియాను చాలాసార్లు అరెస్టు చేశారు. చివరగా 2018లో ఎన్ఐఏ అరెస్టు చేసింది.

# లాలూ యాదవ్ పిటిషన్‌ను తిరస్కరించిన ఢిల్లీ హైకోర్టు




**న్యూఢిల్లీ : మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉద్యోగాల కోసం భూమి కేసులో ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ యాదవ్, ఆయన కుటుంబంపై సిబిఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసేందుకు ఢిల్లీ హైకోర్టు మంగళవారం నిరాకరించింది. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలన్న లాలూ యాదవ్ పిటిషన్‌ను జస్టిస్ రవీందర్ దుడేజా తిరస్కరించారు. ఈ పిటిషన్‌కి ఎటువంటి యోగ్యత లేనందున కొట్టివేస్తున్నామని వ్యాఖ్యానించారు. వరుసగా 2022, 2023, 2024లో దాఖలు చేసిన మూడు చార్జిషీట్లను, ఈ కేసుల్లో తదుపరి విచారణకు స్వీకరించిన ఉత్తర్వులను కూడా రద్దు చేయాలని కోరారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ కింద సిబిఐ ముందస్తు అనుమతి తీసుకోనందున, ఈ విషయంలో విచారణ, ఎఫ్ఐఆర్, దర్యాప్తు మరియు తదనంతర చార్జిషీట్లు చట్టబద్ధంగా నిలవలేవని లాలూ యాదవ్ వాదించారు. 2022 మే18న లాలూ యాదవ్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలు, పలువురు ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు సహా ఇతరులపై ఈ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

# రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

తాటిపర్తి గ్రామ సర్పంచి నీలం ఝాన్సీ రమేష్



**యాచారం ,మార్చి 24 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** : రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి నీ కలిసిన వినతిపత్రం అందజేసిన తాటిపర్తి గ్రామ సర్పంచి నీలం ఝాన్సీ రమేష్ . ఈ సంద్భంగా సర్పంచ్ ఝాన్సీ మాట్లాడుతూ...ఫార్మసిటీ ఏర్పాటుకోసం ఇవ్వని రైతుల భూములకు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని కలెక్టర్ నారాయణ రెడ్డి కోరినట్లు చెప్పారు. ఆన్ లైన్ లో రైతుల పేర్లు లేనందున రైతులకు రైతు భరోసా నిధులు రావడం లేదని దీంతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతుల పేర్లను ఆన్ లైన్ లో ఎక్కించి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని కలెక్టర్ నారాయణ రెడ్డి నీ కోరారు.

# తీవ్రమైన చమురు సంక్షోభం ఎదుర్కొంటున్నాం : ఐఇఎ




**సిడ్నీ మార్చి 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గతంలో సంభవించిన రెండు సంక్షోభాల కన్నా ప్రస్తుతం తీవ్రమైన చమురు సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొంటోందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) చీఫ్ ఫతిహ్ బిరోల్ అన్నారు. కాన్బెర్రాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఆఫ్ ఆస్ట్రేలియాలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఇరాన్పై అమెరికా–ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభం, 1973, 1979 నాటి చమురు సంక్షోభాలు, 2022లో ఉక్రెయిన్పై రష్యా దాడి ఫలితంగా తలెత్తిన గ్యాస్ కొరతను కూడా మించిపోయిందని అన్నారు. వాస్తవ పరిస్థితుల ప్రకారం.. ప్రస్తుత సంక్షోభం గత రెండు చమురు సంక్షోభాలు, గ్యాస్ పతనం కలిసినట్లుగా ఉందని తెలిపారు. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం, ఇంధన సౌకర్యాలపై జరిగిన దాడుల కారణంగా ప్రపంచ చమురు సరఫరా రోజుకి సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల (బిపిడి) మేర తగ్గిందని, ఇది 1970ల నాటి రెండు సంక్షోభాల కొరత కంటే రెట్టింపును దాటిందని బిరోల్ పేర్కొన్నారు. ఉక్రెయిన్పై రష్యా దాడి చేసిన అనంతరం ఏర్పడిన 75 బిలియన్ క్యూబిక్ మీటర్ల కొరతతో పోలిస్తే, లిక్విడ్ సహజవాయువు (ఎల్ఎన్ఎ) సరఫరా సుమారు 140 బిలియన్ క్యూబిక్ మీటర్ల మేర తగ్గిందని అన్నారు. తొమ్మిది దేశాల్లోని సుమారు 40 చమురు సౌకర్యాలు దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అతి పెద్ద ముప్పును ఎదుర్కొంటుందని, కానీ వీలైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారమౌతుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. అవసరమైతే వ్యూహాత్మక చమురు నిల్వలను విడుదల చేయాల్సిందిగా పలు దేశాలతో తాను చర్చిస్తున్నానని అన్నారు. అలాగే, ఈ సంక్షోభానికి ఏకైక అత్యంత ప్రధానమైన పరిష్కారం హోర్ముజ్ జలసంధిని తెవరడమేనని ఆయన పేర్కొన్నారు.



## ఆ సినిమా చేసినందుకు నన్ను ట్రోల్ చేశారు..

నేను శైలజ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది హీరోయిన్ కీర్తి సురేష్. తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత మహానటి సినిమాతో ప్రేక్షకులకు మరింత చేరువయ్యింది. అలనాటి హీరోయిన్ సావిత్రి జీవితకథగా వచ్చిన ఈ చిత్రంలో మహానటి సావిత్రి పాత్రలో కీర్తి అద్భుతంగా నటించింది. తన నటనతో సావిత్రినే మరిపించి ఆడియన్స్ హృదయాల్లో మహానటిగా పేరు సంపాదించుకుంది.ఆ తర్వాత ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి అగ్రకథానాయికగా వరుస హిట్లతో సక్సెస్ ఫుల్ గా రాణిస్తోంది. ప్రస్తుతం తెలుగు , తమిళ్ తో పాటు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ వయ్యారి భామ. గతంలో కీర్తిసురేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తన ఫిల్మ్ కెరియర్.. సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కీర్తి సురేష్.ఆమె మాట్లాడుతూ.. మహానటి చిత్రాన్ని ఓకే చేసినందుకు తనను కొందరు ట్రోల్ చేశారని.. ఆ సినిమా పూర్తయ్యాకే ఈ విషయం తనకు తెలిసిందని చెప్పుకొచ్చింది. తనపై వచ్చిన విమర్శలు పక్కనపెడితే సావిత్రమ్మ పాత్రలో నటించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు కీర్తి. "మహానటి చిత్రంలో నటించేందుకు ముందుగా ఒప్పుకోలేదు. సావిత్రమ్మ పాత్రలో నటించేందుకు చాలా భయమేసింది. కానీ దర్శకుడు నాగ్ అశ్విన్ నన్ను ప్రోత్సహించారు.నువ్వు చేయగలవు అనే ధైర్యనిచ్చారాయన. ఆయనకే అంత నమ్మకం ఉంటే.. నేను ఎందుకు భయపడాలి అనుకున్నాను. అలాగే మహానటి పూర్తిచేశా. ఆ పాత్రలోనటిస్తున్నందుకు కొంత మంది నన్ను ట్రోల్ చేశారు. ఆ విషయం నాకు తెలియదు. ఆ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్నప్పుడు దీనిపై ప్రశ్న ఎదురైంది. అప్పుడు తెలిసింది నాపై ట్రోల్స్ వచ్చాయని.సోషల్ మీడియాలో నాపై వచ్చే నెగెటివిటీపై పెద్దగా ఆసక్తి చూపను. అందుకే నాపై ట్రోల్స్, విమర్శలు రావు. సావిత్రమ్మకు బయోపిక్ లో నటించడం భయంగా అనిపించింది. ఆమె కుమార్తెతో మాట్లాడి ఎన్నో విషయాలను తెలుసుకున్నాను. ఎన్నో సవాళ్లు ఎదురైనా కూడా ఆ పాత్ర చేసినందుకు మాత్రం గర్వపడుతున్నాను" అంటూ చెప్పుకొచ్చారు కీర్తి సురేష్.




# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు మెగాభిమానులు.

# పెద్దితో చిందేయనుందా?



మృణాల్ ఠాకూర్ తెలుగులో మూడు సినిమాలు చేస్తే, వాటిలో రెండు విజయాలను అందుకున్నాయి. త్వరలో ఆమె 'డెకాయిట్' సినిమాతో మరోసారి తెలుగుప్రేక్షకుల్ని పలకరించనున్నది. రిలీజ్‌కు ముందే ఈ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ఇందులో మృణాల్ పాత్ర కూడా సామాన్యంగా ఉండదట. బలమైన భావోద్వేగాలతో ఆమె పాత్రను తీర్చిదిద్దారట దర్శకుడు షానియల్ డియో. ఈ పాత్రతో ఆమె కెరీర్ మలుపు తిరగడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. ఇక బన్నీ, అట్లీ సినిమాల్లోనూ మృణాల్ నటిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజా సమాచారం ప్రకారం రామ్‌చరణ్ 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట మృణాల్ ఠాకూర్. ఈ పాటలో జాన్వీ కపూర్ కూడా భాగం కానున్నదట. సినిమాకే ఈ పాట హైలైట్ అట. దీనిపై అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.



# దురంధర్-2 కు రజనీకాంత్ ప్రశంసలు




తాజా బ్లాక్‌బస్టర్ 'ధురంధర్ 2'పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను 'బాక్సాఫీస్ కా బాప్' అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. 'మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం. అలాంటిది మీరు 'ధురందర్ 2'ను తప్పక చూడాల్సిన చిత్రం అని చెప్పడం నా జీవితంలో అతిపెద్ద 'సూపర్‌స్టార్' మూమెంట్‌గా అనిపిస్తోంది. పెద్ద కలలు కనేలా మమ్మల్ని ప్రోత్సహించిన వ్యక్తి నుంచి అందిన ఈ ప్రశంస ఒక వరంలా ఉంది. మీ మాటలకు నా హృదయం ఉప్పొంగుతోంది' అని దర్శకుడు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.750 కోట్ల మార్కును దాటి రికార్డులు తిరగరాస్తోంది. రజనీకాంత్‌తో పాటు అల్లు అర్జున్, మహేశ్ బాబు, నాగార్జున వంటి ఇతర అగ్ర తారలు కూడా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.

# శ్రీలీలకు వరుస ఫ్లాపులు.. 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా దెబ్బతీసినట్టేనా?

టాలీవుడ్‌లో సెన్సేషనల్ డెబ్యూతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన శ్రీలీల, చాలా తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు దక్కించుకుని బిజీ హీరోయిన్‌గా మారింది. తన డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో యూత్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం కెరీర్‌లో కాస్త కఠిన దశను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది. 'భగవంత్ కేసరి' వంటి కొన్ని సినిమాలు మినహా, ఆమె నటించిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఈ నేపథ్యంలో, తాజాగా విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై ఆమె భారీ ఆశలు పెట్టుకుంది. ఇందులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించడం కూడా సినిమాకు హైప్‌ను తీసుకువచ్చింది. అయితే, సినిమా విడుదల తర్వాత పరిస్థితి ఆశించిన విధంగా లేకపోవడం గమనార్హం. విమర్శకుల నుంచి నెగిటివ్ టాక్ రావడంతో పాటు, బాక్సాఫీస్ వద్ద కూడా సినిమా ప్రదర్శన సంతృప్తికరంగా లేకపోవడం చిత్రబృందానికి నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ సినిమాలో శ్రీలీల పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం ప్రేక్షకులను నిరుత్సాహానికి గురిచేసింది. పవన్ కళ్యాణ్‌తో జోడీ విషయంలో సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. క్యారెక్టర్ డిజైన్ సరైన స్థాయిలో లేకపోవడం, పెర్ఫార్మెన్స్‌కు పెద్దగా స్కోప్ లేకపోవడం వంటి అంశాలు విమర్శలకు దారి తీస్తున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో వరుసగా అవకాశాలు అందుకున్న శ్రీలీల, ఇప్పుడు తన ఫామ్‌ను తిరిగి అందుకోవడానికి కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీశీజఱవం ఇక, వరుస పరాజయాలు వచ్చినప్పటికీ, శ్రీలీల తన రెమ్యూనరేషన్ తగ్గించలేదన్న వార్తలు కూడా పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. దీనితో పలువురు నిర్మాతలు ఇతర హీరోయిన్లను ఎంపిక చేసుకునే దిశగా మొగ్గు చూపుతున్నారని సమాచారం. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా క్రేజీ ప్రాజెక్టులు లేకపోవడం కూడా ఆమె కెరీర్‌పై ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల్లో, శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి సారించినట్లు టాక్ వినిపిస్తోంది. కొత్త అవకాశాల కోసం హిందీ చిత్రసీమలో ప్రయత్నాలు ప్రారంభించిందని సమాచారం. టాలీవుడ్‌లో తిరిగి తన స్థానాన్ని సంపాదించుకోవడానికి ఆమె ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.